





WWW.VIJAYAKERATAM.COM RNI: APTEL/2010/34724

తెలుగు దినపత్రిక

# విజయకెరటం

నిజం మా ధ్యేయం - ప్రజలే మా లక్ష్యం

VIJAYA KERATAM TELUGU DAILY








ఆగస్టు 18 మంగళవారం 2026 | సంపుటి : 18 | సంచిక : 194 | పేజీలు : 4 | వెల రూ. 2.00/- | ఎడిటర్ : యం.డి.మక్సూద్ అహ్మద్

TUESDAY AUGUST 18 2026 | VOL:18 | ISSUE: 194 | PAGES:4 | Rs. 2:00 | EDITOR:MD. MaKsood Ahmed


## సుప్రీంకోర్టులో రాహుల్ గాంధీకి ఊరట

హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో మధ్యంతర ఊరట లభించింది. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలకు సంబంధించిన కేసులో ప్రస్తుతం ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోవద్దని అలహాబాద్ హైకోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే, అలహాబాద్ హైకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు CBI, జుణ ఎలాంటి నివేదికను సమర్పించకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ

(మిగతా 2వ పేజీలో..)



## ప్రజలకు అందుబాటులోకి సనత్‌నగర్ టిమ్స్.. నేడు ప్రారంభించనున్న సీఎం రేవంత్

హైదరాబాద్ నగర వైద్య మౌలిక సదుపాయాల్లో మరో కీలక అధ్యాయానికి సోమవారం శ్రీకారం చుట్టనున్నారు. ఎర్రగడ్డలో అత్యాధునిక వసతులతో నిర్మించిన మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (డా.ఎంసీఆర్ టిమ్స్) సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు (సోమవారం) సాయంత్రం 4.30 గంటలకు లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.సుమారు 22.6 ఎకరాల



(మిగతా 4వ పేజీలో..)

# నా లెక్కలన్నీ పక్కా.. ఎవరి పాలనేంటో అసెంబ్లీలోనే తేల్చుకుందాం: సీఎం రేవంత్‌రెడ్డి

- వాళ్లు రక్తపిశాచులు...సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు
- కేసీఆర్‌ను సైతం తీసుకురావాలని కేటీఆర్, హరీశ్‌లకు విజ్ఞప్తి
- ఆయన విలువైన సూచనలిస్తే రాష్ట్రానికి ఉపయోగం
- నా లెక్కలన్నీ పక్కా చెబుతాను..ఎవరి పాలనేంటో అక్కడే తేల్చుకుందాం
- పరకాల సభలో సీఎం రేవంత్‌రెడ్డి..ములుగు జిల్లా కలెక్టరేట్ ప్రారంభోత్సవం



వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

'మాజీ సీఎం కేసీఆర్‌ది కుటుంబ న్యాయం.. తమది, తమ పార్టీది సామాజిక న్యాయం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో వాళ్ల కుటుంబ సభ్యులకు పదవులిస్తే.. తాము మాత్రం సామాజిక సూత్రాన్ని పాటించామని తెలిపారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి ములుగు, పరకాల నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ ఌలు చేశారు. సాయంత్రం పరకాలలో జరిగిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ శాసనసభకు రాకుండా కేసీఆర్ ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడాన్ని తప్పుబట్టారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి ములుగు, పరకాల నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సాయంత్రం పరకాలలో జరిగిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ శాసనసభకు రాకుండా కేసీఆర్ ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడాన్ని తప్పుబట్టారు. కేసీఆర్ తన కొడుకు, అల్లుడికి మంత్రి పదవులు ఇచ్చుకున్నాడని గుర్తు చేశారు. కానీ.! తాను మాత్రం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆడబిడ్డలైన సీతక్క, కొండా సురేఖలను మంత్రిపదవుల్లో కూర్చోబెట్టామని తెలిపారు.కేసీఆర్ ఎర్రబెల్లికి మినిస్టర్ పదవి ఇస్తే.. తాను దళితుడైన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ని మంత్రిని చేశానని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కల్వకుంట్ల కవితను ఎంపీ చేస్తే తాను మాత్రం ఎస్సీ ఆడబిడ్డ అయిన కడియం కావ్యను

(మిగతా 2వ పేజీలో..)

## 'దిమాగీ నక్సల్ పార్టీ'.. ఒక్క రోజులోనే 1.6 లక్షల ఫాలోవర్లు!

ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రస్తావించిన 'దిమాగీ నక్సల్' పదం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఇదే పేరుతో ఓ కొత్త ఇన్‌స్టాగ్రామ్ ఖాతా వెలుగులోకి వచ్చింది. ఖాతా ప్రారంభించిన 24 గంటల్లోనే 1.6 లక్షలకు పైగా ఫాలోవర్లు చేరడం ఆసక్తికరంగా మారింది.'దిమాగీ నక్సల్ పార్టీ' పేరుతో ఉన్న ఈ ఖాతాలో 62 పోస్టులు ఉన్నాయి. దాదాపు 35 ఖాతాలను ఫాలో అవుతోంది. ఇన్‌స్టాగ్రామ్‌లోని వివరాల ప్రకారం ఈ నెలలోనే ఖాతా తెరిచారు. ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోదీ 'దిమాగీ నక్సల్' అనే పదాన్ని ఉపయోగించారు. మావోయిస్టులపై పోరులో సాధించిన విజయాలను ప్రస్తావించిన ఆయన.. అయితే సాయుధ నక్సల్స్ తగ్గిపోయినా.. 'దిమాగీ నక్సల్స్' ఇంకా ఉన్నారని వ్యాఖ్యానించారు. మోదీ చేసిన ఈ వ్యాఖ్యల తర్వాత అదే పేరుతో ఇన్‌స్టాగ్రామ్ ఖాతా వెలుగులోకి రావడం ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తి రేపుతోంది. అయితే ఖాతా వెనుక ఎవరున్నారు? దాని ఉద్దేశం ఏంటి అనే విషయాలు మాత్రం స్పష్టంగా తెలియలేదు.



## కళ్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ పథకాలు కొనసాగుతాయి

**మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్: కళ్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ పథకాలు ఖచ్చితంగా కొనసాగుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కోర్టులో సమర్ధవంతంగా పోరాడి, ఈ పథకాన్ని అమలు చేస్తామని ఆయన మీడియా సమావేశంలో అన్నారు. కళ్యాణ లక్ష్మి విషయంలో నాలుగైదు సార్లు అవకాశం ఇచ్చినా కౌంటర్ ఫైల్ చేయకపోవడానికి గల కారణం న్యాయవాదుల తప్పా, అధికారుల తప్పా తెలిసిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో బీఆర్ ఎస్ అనవసర రాద్ధాంతం




(మిగతా 2వ పేజీలో..)

## ఏపీపై ఎల్ నినో పంజా.. తీవ్ర వర్షాభావంపై అసెంబ్లీలో చంద్రబాబు వివరణ

- రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్న చంద్రబాబు
- నీటి సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్న సీఎం

రాష్ట్రంపై ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉందని, దీని కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్ నినో ప్రభావంపై శాసనసభలో సోమవారం జరిగిన చర్చలో ఆయన ప్రసంగించారు. ఈ ఏడాది సాధారణ వర్షపాతం కంటే చాలా తక్కువగా నమోదవుతోందని, ఈ క్లిష్ట పరిస్థితిపై ప్రజలకు అసెంబ్లీ వేదికగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు.ఈ ఏడాది వర్షపాతం అంచనాలను, వాస్తవ పరిస్థితులను ముఖ్యమంత్రి గణాంకాలతో

(మిగతా 2వ పేజీలో..)



## విద్యార్థుల సమయాన్ని వృథా చేస్తున్నారు.. యూజీసీ-నెట్ పరీక్షల రద్దుపై రాహుల్ ఫైర్



యూజీసీ-నెట్ పరీక్ష నిర్వహణలో ఎన్‌టీఏ లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. "ఎన్‌టీఏ తప్పు చేస్తోంది.. దానికి విద్యార్థులు శిక్ష అనుభవిస్తున్నారు" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి పరీక్షకు సిద్ధమైన విద్యార్థులు.. మళ్లీ దాని కోసం సమయం, డబ్బు ఖర్చు చేయాల్సి వస్తోందని అన్నారు. విద్యార్థుల విలువైన సమయాన్ని ఎన్‌టీఏ వృథా చేస్తోందని విమర్శించారు.జూన్ 22 నుంచి 30 మధ్య సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ యూజీసీ-నెట్ పరీక్షలు జరిగాయని రాహుల్ గుర్తుచేశారు. దాదాపు రెండు నెలల తర్వాత ఈ మూడు పరీక్షలను రద్దు చేయడం ఏంటని ప్రశ్నించారు. ప్రశ్నపత్రాల్లో తప్పులు చేయడమే కాకుండా.. గతంలో అడిగిన ప్రశ్నలను మళ్లీ ఇచ్చారని ఆరోపించారు. పరీక్ష కోసం దరఖాస్తు చేసి, ఫీజులు కట్టి, దూర ప్రాంతాల్లోని

(మిగతా 2వ పేజీలో..)

## 22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు.. ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరిక

- **22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు**
- **ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దని సూచన**
- **22ఏలో ఉందని దరఖాస్తు తిరస్కరించొద్దని ఆదేశం**
- **భూమి నిషేధిత జాబితాలోకి ఎలా వచ్చిందో పరిశీలన**
- **రికార్డులు పూర్తిగా తనిఖీ చేసి నిర్ణయం తీసుకోవాలని ఆదేశం**

22ఏ నిషేధిత భూముల జాబితాలో ప్రైవేటు భూములు చేరుతున్న అంశంపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక ఆదేశాలు

(మిగతా 3వ పేజీలో..)



విజయకేతనం
తెలుగు దినపత్రిక

# మిస్టరీ వీడని రూపారెడ్డి హత్య కేసు.

నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో సంచలనం సృష్టించిన ప్రిన్సిపల్ రూపా రెడ్డి హత్య కేసు... మిస్టరీ ఇంకా వీడలేదు. కొండమల్లేపల్లి లోని జేబీ కాలనీలో ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపల్, డైరెక్టర్ కల్లు రూపా రెడ్డి (48) దారుణ హత్య కేసు ఇప్పటికీ మిస్టరీగానే కొనసాగుతోంది. ఆగస్టు 13న ఆమె హత్య కు గురయ్యారు. ఆమె మృతదేహంపై 27 కత్తిపోట్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇంట్లో నగదు లేదా విలువైన వస్తువులను దుండగులు ముట్టుకోకపోవడం తో ఇది దొంగల పని కాదని, పథకం ప్రకారమే హత్య చేసినట్లు నిర్ధారణకు వచ్చారు పోలీసులు. ఆమెకు బాగా తెలిసిన వ్యక్తులే హత్య చేసి ఉంటారని  పోలీసులు అనుమానిస్తున్నారు.

ఏం జరిగింది?

రూపా రెడ్డి భర్త కల్లు రాజేందర్ రెడ్డితో కలిసి శనివారం హైదరాబాద్‌కు వెళ్లారు. కుమారుడు అభినవ్ రెడ్డి అక్కడే ఇంజనీరింగ్ చదువుతున్నాడు. భర్తకు పని ఉండటంతో ఆమె మంగళవారం ఉదయం ఒంటరిగా కొండమల్లేపల్లికి తిరిగి వచ్చి పాఠశాలకు హాజరయ్యారు. సాయంత్రం 5:30 వరకు స్కూల్లో ఉన్న ఆమె "కొందరు స్నేహితులు ఇంటికి వస్తున్నారు" అని సహోద్యోగులకు చెప్పి ఇంటికి వెళ్లారు. బుధవారం రోజు ఫోన్ స్విచ్ ఆఫ్‌గా ఉండటంతో.. కిరాయికి ఉన్న వారికి ఫోన్ చేసి ఆరా తీశారు. పక్కనే నివసించే చింతపల్లి సబ్-ఇన్‌స్పెక్టర్ రామ్మూర్తి పొరుగువారితో కలిసి ఇంటి వెనక తలుపు తెరిచి చూడగా ఆమె మృతదేహం కనిపించింది.కుమారుడు అభినవ్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. డీఎస్పీ ఎమ్.వి. శ్రీనివాస్ రావు, ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీర్ రమేష్ తదితరులు సీన్‌కు చేరుకుని డాగ్ స్క్వాడ్, క్లూ టీమ్‌తో ఆధారాలు సేకరించారు. ఈ కేసును ఛేధించేందుకు ఆరు పోలీస్ బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి. సుమారు 50 సీసీటీవీ ఫుటేజీలు పరిశీలించారు. హత్యకు ముందు ఇంటి చుట్టూ అనుమానాస్పదంగా తిరుగుతున్న 20-25 ఏళ్ల యువకుడు (ఎరుపు టీ-షర్ట్‌లో) సీసీటీవీలో కనిపించడంతో ఆ కోణంలో విచారణ ముమ్మరం చేశారు. సీసీ టీవీలకు దొరక్కుండా ఉండేందుకు వెనుక నుంచి ఇంట్లోకి దుండగులు చొరబడినట్లు అంచనా వేస్తున్నారు. మృతురాలి బంధువులు, సహోద్యోగులు, స్నేహితులు సహా 50-100 మందికి పైగా విచారించారు. మృతురాలి, భర్త కాల్ డేటా సేకరించి దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ వివాదాలు, వ్యక్తిగత కక్షలు, గతంలో రియల్ ఎస్టేట్/వడ్డీ వ్యాపార కోణాలు కూడా పరిశీస్తున్నారు. భర్తను కూడా విచారించారు, కానీ ఇప్పటివరకు కీలక ఆధారాలు లభించలేదు. శుక్రవారం హైదరాబాద్‌లోని గుర్రంగూడ సమీపంలోని సాహెబ్‌నగర్ హిందూ శ్మశానవాటికలో అంత్యక్రియలు పూర్తయ్యాయి. పాఠశాలలో గత బ్యాచ్‌ల విద్యార్థుల వివరాలు కూడా సేకరిస్తున్నట్లు సమాచారం. రూపారెడ్డి హత్య ఇప్పటికీ మిస్టరీ గానే మిగిలిపోయింది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతోంది. "అన్ని కోణాల్లో పరిశీలిస్తున్నాం. త్వరలోనే కేసు ఛేదిస్తాం" అని పోలీసులు చెబుతున్నారు.

# కళ్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ పథకాలు కొనసాగుతాయి

మొదటి పేజీ తరువాయి)

చేస్తుందని మండిపడ్డారు. కాగా, కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ కోర్టు ఆదేశాలతో ఈ స్కీమ్ నగదు పంపణీ నిలిచిపోయింది. అయితే ప్రతిపక్ష బీఆర్ ఎస్ సోమవారం రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ పథకాల అమలు విషయంలో కాంగ్రెస్ నిర్లక్ష్యంగా వహిస్తోందని ఆయన ఆరోపించారు. హైకోర్టును సాకుగా చూపుతూ లక్షలాది నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించకుండా ఈ పథకాలను కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా ఎత్తివేస్తున్నదని బీఆర్ ఎస్ ఆరోపించింది.

# సుప్రీంకోర్టులో రాహుల్ గాంధీకి ఊరట

మొదటి పేజీ తరువాయి)

జరిగే వరకు అలహాబాద్ హైకోర్టు తన తదుపరి విచారణను వాయిదా వేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు CBI, జుణ ఎలాంటి నివేదికను సమర్పించకూడదని కూడా పేర్కొంది. ఈ కేసులో కర్ణాటకకు చెందిన ఎస్. విఘ్నేశ్ శిశిర్, అలాగే CBI, జుణలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

## 22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు.. ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి)

జారీ చేశారు. 22ఏను అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని స్పష్టం చేశారు. దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. 22ఏ జాబితాలో భూమి ఉందనే కారణంతోనే దరఖాస్తును తిరస్కరించవద్దని మంత్రి సూచించారు. అసలు ఆ భూమి నిషేధిత జాబితాలోకి ఎలా వచ్చిందో పరిశీలించాలని చెప్పారు. సంబంధిత రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిజమైన భూ హక్కుదారులకు న్యాయం చేస్తూనే ప్రభుత్వ భూములను కాపాడాలని సూచించారు. నిషేధిత భూముల అంశంపై రాష్ట్ర సచివాలయంలో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, సబ్ రిజిస్ట్రార్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులు, ఫిర్యాదులపై అధికారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలపై ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసేందుకు త్వరలో టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. 22ఏ భూముల విషయంలో నిబంధనల పేరుతో ప్రజలకు అనవసర ఇబ్బందులు కలిగించకుండా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు.

# నా లెక్కలన్నీ పక్కా.. ఎవరి పాలనేంటో అసెంబ్లీలోనే తేల్చుకుందాం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్‌కు పంపానని వివరించారు. యశస్విని ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపానని తెలిపారు. కేసీఆర్ తన సడ్డకుని కొడుకు సంతోష్‌రావును ఎంపీ చేస్తే తాము మిత్ర ధర్మం పాటించి వేం నరేందర్‌రెడ్డిని రాజ్యసభకు పంపామని తెలిపారు. ఉద్యమకారుడైన కోదండరామ్‌కి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించిందన్నారు. కేసీఆర్ మాత్రం తన కొడుక్కి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కట్టబెట్టారని ఎద్దేవా చేశారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌కు తాము బీసీ బిడ్డ అయిన మహేశ్‌కుమార్ గౌడ్‌ను రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చి గౌరవించామని అన్నారు. ఈ రకంగా కేసీఆర్ హయాంలో ఆయన కుటుంబానికే న్యాయం జరిగితే తమ పార్టీ హయాంలో సబ్బండ వర్గాలకు అన్ని రకాలుగా న్యాయం జరుగుతుందని సీఎం వివరించారు.

సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు..

అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని కేటీఆర్, హరీశ్‌రావు పదే పదే అడుగుతున్నారని, రాష్ట్ర అభివృద్ధిపై సెప్టెంబర్ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో తేల్చుకుందా మని బీఆర్ఎస్ పార్టీకి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు. నా లెక్కలన్నీ పక్కా చెబుతానని, సుమారు ఈ మూడేండ్ల పాలనలో మేం చేసిన అభివృద్ధిని, మీరు చేయలేని పనులను పూర్తిస్థాయిలో చర్చిద్దా మన్నారు. ఈ సమావేశాలకు కేటీఆర్, హరీశ్‌రావులే కాకుండా కేసీఆర్ ను సైతం తీసుకురావాలని కోరారు. ఆయన సలహాలు రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడతాయని అన్నారు. కేసీఆర్ నాకు రాష్ట్రాన్ని అప్పగించిన సమయంలో 8లక్షల11వేల కోట్ల అప్పులను అప్పగించారని అన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు రాష్ట్రంపై రూ.6500కోట్ల అప్పుల భారమే ఉండేదని, కేసీఆర్ అధికారంలోకి వచ్చాక 8లక్షల11వేల కోట్లకు అప్పులు పెరిగాయన్నారు. లక్ష రూపాయలు రుణ మాఫీ చేస్తామని కేసీఆర్ రైతులను మోసం చేశారని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 25లక్షల మంది రైతులకు 2లక్షల రుణమాఫీలో భాగంగా 25వేలా 617కోట్లను రైతుల ఖాతాల్లో వేసి రుణ విముక్తులను చేశామన్నారు. రూ.36వేల కోట్ల నిధులను రైతుభరోసాకు ఇచ్చామన్నారు. ఉచిత విద్యుత్ కోసం రూ.30వేల కోట్లను రైతుల ప్రయోజనార్ధం ఖర్చు పెడుతున్నామన్నారు. తమ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదువులు ఇచ్చామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలనే లక్ష్యంతో పెట్రోల్ పంపులు, సోలార్ ప్లాంట్స్, ఆర్టీసీ బస్సులకు యజమానులుగా చేసిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.

కేసీఆర్ ధృతరాష్ట్రుడా ?

కేసీఆర్ బిడ్డ కవితకు ఆస్తిలో భాగం ఇవ్వాల్సి వస్తుందని కర్కోటకుడైన అన్న కేటీఆర్ కవితను మెడలు పట్టి బయటకు నెట్టారని, దీన్ని సరిదిద్దాల్సిన కన్నతండ్రి కేసీఆర్ ధృతరాష్ట్రుడిగా ప్రేక్షకపాత్ర వహించారని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఇచ్చిన బతుకమ్మ చీరెలను ఎన్నడన్న కట్టుకున్నారా..చేండ్లలో అడవి పందులను బయపెట్టడానికి ఆ చీరెలను కట్టారని, కానీ మేము ఇచ్చిన పాలపిట్ట చీరెలు కట్టుకుని వచ్చిన మహిళలకు అన్నగా నేను ఎంతో సంతోష పడుతున్నానని అన్నారు.

నిరుద్యోగులు రెచ్చిపోవ్వొదు

నిరుద్యోగులు రెచ్చగొడితే రెచ్చిపోవద్దని సీఎం రేవంత్‌రెడ్డి హితవు పలికారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇప్పటి వరకు 70వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, పోలీసు నియామకాలకు నోటిఫికేషన్ కూడా వేశామన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో గరిష్ఠ వయోపరిమితిని కూడా పెంచామని, ఈ విషయాన్ని నిరుద్యోగులు గ్రహించాలని కోరారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం నియమాకాలు చేయలేదన్నారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి 1200మంది యువకులు ఆత్మహత్యలు చేసుకోవడానికి కారకులయ్యారని అన్నారు. రెచ్చగొట్టాలి...మంది పిల్లలను చంపగొట్టాలనే విధంగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరించారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఇటీవల బీఆర్ఎస్ నేతలు రక్తదాన శిబిరం నిర్వహించారని, ఇందులో కేసీఆర్ గానీ, అతని కుటుంబ సభ్యులు ఎవరూ రక్తదానం చేయలేదన్నారు. కార్యకర్తలు మాత్రం రక్తదానం చేశారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు రక్త పిశాచాలుగా మారారని, హరీశ్‌రావు, కేటీఆర్,ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్‌రావు, సంతోష్‌రావులు ఎందుకు రక్తదానం చేయలేదని ప్రశ్నించారు. కాకలు తీరిన నాయకుడని చెప్పుకునే ఎర్రబెల్లి దయాకర్‌రావును చిన్న అమ్మాయి యశస్విని 50వేల మెజార్టీతో ఓడించి బండకేసి కొట్టిందన్నారు. ఇది నా విజయమో.. యశస్విని విజయమో కాదని, ఇది ప్రజల విజయమని అన్నారు. రైతు, మహిళల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తున్నామని, నిండు మనస్సుతో 2029లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

హైదరాబాద్ తర్వాత వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం కృషి : మంత్రి పొంగులేటి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. రూ.300కోట్లకు పైగా ఖర్చు పెట్టి మామునూరులో భూసేకరణ చేసి ఆ భూమిని ఎయిర్‌ఫోర్ట్ అథార్టీ ఆఫ్ ఇండియాకు అందించినట్టు తెలిపారు. రానున్న రెండేండ్లలో ఎయిర్‌ఫోర్ట్ నిర్మాణం పూర్తి చేసి విమానాలు తిరిగేలా చేస్తామన్నారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. 8లక్షల కోట్ల అప్పు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో 80వేల ఇండ్లను కూడా నిర్మించలేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మూడేండ్లలో 8లక్షల ఇండ్లను పూర్తి చేసిందన్నారు. జైశంకర్‌సార్ స్వగ్రామం అక్కంపేటను గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ గ్రామంగా చేయలేకపోయిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో అక్కంపేటను రెవెన్యూ గ్రామం చేశామని తలిపారు. పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి 30ఏండ్ల కుర్రాడిగా పని చేస్తున్నారని అన్నారు.

మంత్రి సురేఖ దూరం

సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దూరంగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి కొండా సుస్మితపటేల్ పోటీ చేస్తారని కొండా మురళీధర్‌రావు ప్రకటన చేశారు. ఈ సమయంలో పరకాలలో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి రానున్న ఎన్నికల్లో పరకాల నుంచి రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడంతో ఈ విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇంకా ఈ కార్యక్రమానికి హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాంరెడ్డి, పరకాల మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు మొలుగూరి భిక్షపతి హాజరుకాలేదు.

## విద్యార్థుల సమయాన్ని వృథా చేస్తున్నారు.. యూజీసీ-నెట్ పరీక్షల రద్దుపై రాహుల్ ఫైర్

మొదటి పేజీ తరువాయి)

పరీక్ష కేంద్రాలకు వెళ్లిన వేలాది మంది అభ్యర్థులు ఇప్పుడు సెప్టెంబర్‌లో మళ్లీ పరీక్ష రాయాల్సి వస్తోందని పేర్కొన్నారు."ఇది విద్యార్థులకు పరీక్ష మాత్రమే కాదు. వారి డబ్బు, సమయం, మానసిక ప్రశాంతతను కూడా దెబ్బ తీస్తోంది. చివరకు ఉద్యోగం కూడా దక్కడం లేదు" అంటూ రాహుల్ విమర్శించారు. కోటా, డెహ్రాడూన్, ప్రయాగ్‌రాజ్‌లో తాను విద్యార్థులతో మాట్లాడినప్పుడు కూడా ఇదే విషయాన్ని చెప్పానని తెలిపారు. దేశంలో విద్యా వ్యవస్థ కంటే విద్యార్థుల నుంచి డబ్బు, సమయం పిండుకునే వ్యవస్థగా పరిస్థితి మారిందని ఆరోపించారు.అసలు ప్రశ్నకు ఎన్‌టీఏ సమాధానం చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు. పరీక్షకు ముందే ప్రశ్నపత్రాలు లీకయ్యాయా? అని ప్రశ్నించారు. పరీక్షల్లో వరుసగా తప్పులు జరుగుతున్నా బాధ్యులపై చర్యలు ఎందుకు ఉండటం లేదని నిలదీశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మొదటి అడుగు మాత్రమేనని, ఎన్‌టీఏ ఉన్నతాధికారులూ బాధ్యత వహించాలని అన్నారు. సెప్టెంబర్‌లో మళ్లీ పరీక్ష రాయనున్న విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాహుల్ చెప్పారు. తప్పు విద్యార్థులది కాదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామని పేర్కొన్నారు.

# ఏపీపై ఎల్ నినో పంజా.. తీవ్ర వర్షాభావంపై అసెంబ్లీలో చంద్రబాబు వివరణ

మొదటి పేజీ తరువాయి)

సహా వివరించారు. 2026 జూన్ నుంచి డిసెంబర్ వరకు రాష్ట్రంలో 867 మిల్లీమీటర్ల వర్షపాతం కురవాల్సి ఉండగా, కేవలం 557 మిల్లీమీటర్లు మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని అంచనాలు చెబుతున్నాయని తెలిపారు. జులై నెలలో కొన్ని జిల్లాల్లో 68 శాతం లోటు వర్షపాతం నమోదైందని, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో 35 శాతం, అక్టోబర్‌లో 25 శాతం, నవంబర్‌లో 20 శాతం చొప్పున లోటు కొనసాగవచ్చని హెచ్చరించారు. అయితే, డిసెంబర్‌లో మాత్రం 1 శాతం అధిక వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయని అన్నారు.ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలోని జలాశయాలు, ప్రాజెక్టులలో నీటి మట్టాలు వేగంగా అడుగంటుతున్నాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీశైలం జలాశయానికి ఈ సీజన్‌లో 753 టీఎంసీల నీరు రావాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 214 టీఎంసీలు మాత్రమే వచ్చిందని సభకు తెలిపారు. ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రలలోని రిజర్వాయర్లు నిండిన తర్వాతే మనకు నీరు విడుదల చేస్తారని, ఈ కారణంగా శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులకు నీటి లభ్యత గణనీయంగా తగ్గిపోయిందని వివరించారు. కృష్ణా బేసిన్‌తో పాటు గోదావరి బేసిన్‌లోనూ ఇదే పరిస్థితి ఉందని అన్నారు.నీటి సమస్యలు కేవలం రాష్ట్రాల మధ్యే కాకుండా గ్రామాలు, దేశాల మధ్య కూడా తీవ్ర వివాదాలకు దారితీస్తున్నాయని, కావేరి జలాల వివాదమే ఇందుకు నిదర్శనమని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నీటి సంరక్షణ, వృథాను అరికట్టడంపై ప్రతిఒక్కరూ దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు.

విజయకెరటం
తెలుగు దినపత్రిక



# పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





**నల్లగొండ ఆగస్టు 17 విజయ కెరటం ప్రతినిధి**

ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ ఉన్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి, ప్రజలకు నమ్మకం కలిగేలా అధికారులు బాధ్యతతో, చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సోమవారం నుండి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమైనందున జిల్లా స్థాయి అధికారులు కూడా మండల స్థాయి ప్రజావాణికి తప్పక హాజరై ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించాలన్నారు.మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు.ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా పెండింగ్‌లో ఉన్నందున వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని ఆదేశించారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించిన దరఖాస్తులను కూడా త్వరగా పరిష్కరించి, పెండింగ్ దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని సూచించారు.మండల స్థాయి ప్రజావాణికి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. మండల స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాలని తెలిపారు. మండల స్థాయిలో పరిష్కారం కావాల్సిన దరఖాస్తులు జిల్లా స్థాయికి రాకుండా అక్కడికక్కడే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రతి అధికారి ప్రజల సమస్యలను బాధ్యతగా స్వీకరించి, చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మండల స్థాయిలో వచ్చిన దరఖాస్తులపై జిల్లా అధికారులు క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించాలని, మండల, డివిజన్ స్థాయిల్లో హెచ్‌ఓడీలతో సమీక్షలు నిర్వహించి పెండింగ్ పిటిషన్లను వేగంగా డిస్పోజ్ చేయాలని ఆదేశించారు.ప్రతి అధికారి వారానికొకసారి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష చేసుకోవాలని సూచించారు.మండల స్థాయిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ట్యాబ్ లింక్ ద్వారా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవోలు, తహసీల్దార్లతో మాట్లాడి మండల స్థాయిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు న్యాయం జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేసి, దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సోమవారం మొత్తం 146 దరఖాస్తులు రాగా ,రెవెన్యూ శాఖకు 82 ఇతర శాఖలకు 64 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా స్థాయి ప్రజా వానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ,ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పిడి శేఖర్ రెడ్డి,జిల్లా అధికారులు హాజరై ప్రజాలనుంది విజ్ఞాపణలు స్వీకరించారు.

# నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సిపిఎం నాయకులను పరామర్శించి, సంఘీభావం






## ప్రకటించిన.. బి ఆర్ ఎస్ నాయకులు

**నల్లగొండ ఆగస్టు 17 విజయ కెరటం ప్రతినిధి**

నల్లగొండలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో తీవ్ర అక్రమాలకు పాల్పడి, డబ్బులు తీసుకొని అనర్హులను జాబితాలో చేర్చి.. అర్హులకు తీవ్ర అన్యాయం చేసిన విషయమై.. సిపిఎం నాయకులు గత మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే... ఈరోజు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు సలీం, సత్తయ్య తదితరులను పోలీసులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ తరలించి అక్రమంగా నిర్బంధించిన విషయము తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు... వన్ టౌన్ పోలీస్ స్టేషన్ చేరుకుని సిపిఎం నాయకులు సలీం సత్తయ్య తదితరులు పరామర్శించి వారికి సంఘీభావం ప్రకటించారు. ఆర్ఎస్ఎస్పి ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ.. పేదలకు న్యాయం చేయమని వచ్చిన నాయకులను అక్రమంగా నిర్బంధించటమేటని వీలైతే ప్రజలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకునేది పోయి వారి తరపున ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులను అరెస్టు చేయడం శోచనీయమని అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు మీకు ఆస్తులు బాగా కూడా పెట్టుకుని ఉన్నారు ఈ పేదవాళ్ల ఇల్లే మీకు కావాల్సి వచ్చిందా అని ప్రశ్నించారు. అక్రమాలు జరగకుండా సక్రమంగా పంపిణీ చేస్తే ఆందోళన చేయాల్సిన అవసరం ఉండేది కాదు కదా అని పోలీసులను ఉద్దేశించి అన్నారు. ఇప్పటికైనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై సమగ్ర విచారణ జరిపించి అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రైకార్ మాజీ చైర్మన్ రామచంద్రనాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, రావుల శ్రీనివాస్ రెడ్డి బాణావత్ దీప్లా, దండంపెల్లి సత్తయ్య రంజిత్ అల్లి శివశంకర్ నర్రా నిర్మల తదితరులు వెంట ఉన్నారు. నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సిపిఎం నాయకులను పరామర్శించి, సంఘీభావం ప్రకటించిన.. ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్ కంచర్ల భూపాల్ రెడ్డి నోముల భగత్...నల్లగొండలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో తీవ్ర అక్రమాలకు పాల్పడి, డబ్బులు తీసుకొని అనర్హులను జాబితాలో చేర్చి.. అర్హులకు తీవ్ర అన్యాయం చేసిన విషయమై.. సిపిఎం నాయకులు గత మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే... ఈరోజు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు సలీం, సత్తయ్య తదితరులను పోలీసులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ తరలించి అక్రమంగా నిర్బంధించిన విషయము తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు... వన్ టౌన్ పోలీస్ స్టేషన్ చేరుకుని సిపిఎం నాయకులు సలీం సత్తయ్య తదితరులు పరామర్శించి వారికి సంఘీభావం ప్రకటించారు. ఆర్ఎస్ఎస్పి ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ.. పేదలకు న్యాయం చేయమని వచ్చిన నాయకులను అక్రమంగా నిర్బంధించటమేటని వీలైతే ప్రజలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకునేది పోయి వారి తరపున ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులను అరెస్టు చేయడం శోచనీయమని అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు మీకు ఆస్తులు బాగా కూడా పెట్టుకుని ఉన్నారు ఈ పేదవాళ్ల ఇల్లే మీకు కావాల్సి వచ్చిందా అని ప్రశ్నించారు. అక్రమాలు జరగకుండా సక్రమంగా పంపిణీ చేస్తే ఆందోళన చేయాల్సిన అవసరం ఉండేది కాదు కదా అని పోలీసులను ఉద్దేశించి అన్నారు. ఇప్పటికైనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై సమగ్ర విచారణ జరిపించి అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రైకార్ మాజీ చైర్మన్ రామచంద్రనాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, రావుల శ్రీనివాస్ రెడ్డి బాణావత్ దీప్లా, దండంపెల్లి సత్తయ్య రంజిత్ అల్లి శివశంకర్ నర్రా నిర్మల తదితరులు వెంట ఉన్నారు

# నీట్ లాంగ్ టర్మ్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**ఈ నెల 22 వరకు దరఖాస్**

**వెల్లడించిన గురుకుల విద్యా సంస్థ నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ జే. శోభ రాణి**



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీ జీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఐ ఎస్) ఆద్వర్యంలో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను అందించే ప్రతిష్టాత్మక 'నీట్ ' ఉచిత లాంగ్ టర్మ్ శిక్షణకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ జే. శోభ రాణి తెలిపారు. నల్గొండ జిల్లాలోని అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపికైన బాలురకు హైద్రాబాద్ లోని చిలుకూరు టీ జీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ఫౌండేషన్ సీఓఈ లో బాలికలకు మహేంద్ర హిల్స్ కేంద్రంలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లుగా పేర్కొన్నారు.అర్హతలు, నిబంధనలు విద్యా అర్హత:2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ (బైపీసీ) పూర్తి చేసి, నీట్ (యూ జీ)-2026 పరీక్షకు హాజరైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరీ విద్యార్థులు అర్హులు. ఆదాయ పరిమితి: గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు పట్టణ ప్రాంత విద్యార్థుల ఆదాయం రూ.2 లక్షలకు మించకూడదు. దరఖాస్తు విధానం: అధికారిక వెబ్ సైట్ నుంచి దరఖాస్తు పత్రాన్ని డౌన్లోడ్ చేసుకొని, పూర్తి చేసిన ఫారంకు నీట్ -2026 స్కోర్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఎస్సెస్సీ, ఇంటర్ మార్కుల మెమోలను జత చేయాలి. దరఖాస్తు పంపాల్సిన చిరునామా: టీ జీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జె సి (బాలికల) నకిరేకల్ ( డి సి ఓ) ,నకిరేకల్, నల్గొండ జిల్లా, పిన్ కోడ్ 508211. దరఖాస్తుకు ఎలాంటి రుసుము లేదని ,ఈ నెల 22 వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

## తిప్పర్తిలో ఎస్సైకి అభినందనల వెల్లువ



తిప్పర్తి పోలీస్ స్టేషన్‌కు కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఇరుగు రవిని స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఆయనను సత్కరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తిప్పర్తి మాజీ ఎంపీటీసీ కిన్నెర అంజి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కిన్నెర రఘువరన్, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి నల్ల శీను, తిప్పర్తి మేజర్ గ్రామపంచాయతీ 9వ వార్డు సభ్యుడు కిన్నెర రవి పాల్గొన్నారు.

# ముసాయిదా జాబితా సెప్టెంబర్ 16 లోగా తెలియజేయవచ్చు కలెక్టర్

**నల్లగొండ ఆగస్టు 17 విజయ కెరటం ప్రతినిధి**

ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాలు, వాదనలను సెప్టెంబర్ 16 లోగా తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ తెలిపారు . ముసాయిదా ఓటరు జాబితా పై వచ్చిన అభ్యంతరాలన్నింటిని అక్టోబర్ 15లోగా పరిష్కరించి తుది ఓటరు జాబితాను అక్టోబర్ 19న ప్రచురించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్డీవోలు, తహసీల్దార్లతో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందని, ఎవరైనా ఓటర్లు, లేదా రాజకీయ పార్టీల ప్రతినిధులు ముసాయిదా ఓటరు జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 17 నుండి, సెప్టెంబర్ 16 వరకు తెలియజేయవచ్చని చెప్పారు. ఇలా వచ్చిన అభ్యంతరాలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి అక్టోబర్ 15 లోగా పరిష్కరించడం జరుగుతుందని, తదనంతరం అక్టోబర్ 19 న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ఓటరు జాబితాలో పేర్లు, లింగం, వయస్సు, చిరునామా, డివిజన్, పోలింగ్ స్టేషన్ తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో ఈఆర్వో ,ఏఈఆర్వోలు పరిశీలించాలని, మరణించిన, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు.ప్రతి అభ్యంతరానికి సంబంధించి ప్రత్యేకంగా ఫైల్ ఏర్పాటు చేసి, సంబంధిత రికార్డులను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. తుది ఓటరు జాబితా పై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, డ్రాఫ్ లిస్టులోని వివరాలను వారికి అందుబాటులో ఉంచి అభ్యంతరాలు, తప్పులను పరిశీలించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.బీఎల్ఏలతో సమావేశాలు నిర్వహించి వారికి తగిన సూచనలు ఇవ్వాలని, పోలింగ్ కేంద్రాల వివరాలు, భవనాలు, ఫోటోలు తదితర అంశాలను పరిశీలించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ సక్రమంగా జరిగేలా చూడాలని, ఇది వరకే గుర్తించిన ప్రదేశాలలో కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్ల వివరాలలో ఎలాంటి తప్పులు లేకుండా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి, నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి దేవ రాజ్ ,ఆర్డీవోలు, తహసిల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు



విజయకెరటం
తెలుగు దినపత్రిక

## ప్రజా ఫిర్యాదులపై సత్వర స్పందన.. బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు ఎస్పీ ఆదేశం ..

**నల్గొండ జిల్లా, ఆగస్టు 17, 2026**



సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారు జిల్లాలో వివిద పోలీస్ స్టేషన్ పరిదిలో నుంచి వచ్చిన దాదాపు 36 మంది బాధితుల సమస్యలను, ఫిర్యాదులను సవివరంగా విని సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాధితులు భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, మోసాలు, ఆస్తి సంబంధిత వివాదాలు తదితర అంశాలపై తమ ఫిర్యాదులను ఎస్పీ గారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించిన ఎస్పీ గారు, సంబంధిత పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు.బాధితుల ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ చేపట్టి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరం చట్టపరమైన నిబంధనల ప్రకారం సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా, ప్రతి కేసు పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖపై నమ్మకంతో వస్తున్నందున, వారి ఫిర్యాదులను గౌరవంగా స్వీకరించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారు అధికారులకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా జిల్లా ఎస్పీని కలిసి తమ సమస్యలను వివరించే అవకాశం కల్పిస్తున్నామని, ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి చట్ట పరిధిలో సత్వర పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారు తెలిపారు.

## ప్రజలకు అందుబాటులోకి సనత్‌నగర్ టిమ్స్.. నేడు ప్రారంభించనున్న సీఎం రేవంత్

సువిశాల ప్రాంగణంలో రూ.1,100 కోట్ల భారీ వ్యయంతో ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించారు. వెయ్యి పడకల సామర్థ్యంతో, ఐదు బ్లాకులతో దీనిని అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దారు. ఇప్పటికే ఆసుపత్రిలో ట్రయల్ రన్ నిర్వహించి, డే కేర్ విభాగాలను ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఈ క్రమంలో రోజుకు సుమారు 250 మంది రోగులకు వైద్య సేవలు అందిస్తూ వస్తున్నారు. గాంధీ, ఉస్మానియా, నిమ్స్ వంటి ప్రధాన ఆసుపత్రుల నుంచి బదిలీపై వచ్చిన వారితో పాటు కొత్తగా నియమితులైన దాదాపు 200 మంది వైద్య సిబ్బంది ఇక్కడ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. మాజీ డీఎంఈ డా.ఎ.నరేంద్రకుమార్ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా, మాజీ ఏడీఎంఈ డా.మహబూబ్ ఖాన్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్‌గా వ్యవహరించనున్నారు. ఆసుపత్రి ప్రారంభోత్సవం నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదివారం ఏర్పాట్లను సమీక్షించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. భద్రతాపరమైన లోపాలు లేకుండా చూడాలని పోలీసు శాఖకు స్పష్టం చేశారు.




# నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ..






**నల్లగొండ ఆగస్టు 17 విజయకెరటం ప్రతినిధి**

నేర నియంత్రణకు మరింత సమర్థవంతంగా పనిచేయాలి.. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి ..జిల్లాలో నేర నియంత్రణ, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, నేరాల నివారణకు చేపడుతున్న చర్యలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారు పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో నమోదవుతున్న నేరాల తీరును, కేసుల దర్యాప్తు పురోగతిని సమగ్రంగా సమీక్షించిన ఎస్పీ గారు, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, నిందితులకు శిక్ష పడే విధంగా పక్కా ఆధారాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, కేసుల పరిష్కారంలో నాణ్యతతో పాటు నిర్ణీత కాలపరిమితిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు.కేసుల దర్యాప్తును మరింత శాస్త్రీయంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా చేపట్టేందుకు 'ఈ-సాక్ష్య' యాప్‌ను ప్రతి దర్యాప్తు అధికారి తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ గారు ఆదేశించారు.కేసు దర్యాప్తులో భవిష్యత్‌లో ఎలాంటి సందేహాలకు తావులేకుండా ఆధారాలను పద్ధతిగా భద్రపరచడంతో పాటు, కోర్టులో నిందితులకు శిక్ష పడే విధంగా దర్యాప్తు ప్రక్రియను శాస్త్రీయ ఆధారాలతో బలోపేతం చేయాలని ఎస్పీ గారు సూచించారు. పోలీస్ స్టేషన్లలో రికార్డుల నిర్వహణ, కేసుల వివరాల నమోదు, దర్యాప్తు పురోగతి, జజుచీూ, వ-ాఖునెంష్ట్రుఖు వంటి సాంకేతిక వ్యవస్థల వినియోగంపై అధికారులకు పలు సూచనలు చేశారు. కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేసి, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు.నేరాల నియంత్రణతో పాటు ముందస్తు నేర నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ గారు ఆదేశించారు. పాత నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా కొనసాగించాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై తక్షణమే స్పందించాలని సూచించారు. నేరాలు జరిగిన తర్వాత స్పందించడంతో పాటు నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. బీట్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి, స్థానికంగా సమస్యాత్మక ప్రాంతాలు, నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.నేరాల నియంత్రణ, నేరస్తుల కదలికలను గుర్తించడం, నేరాల ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నందున పట్టణాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలు, ముఖ్యమైన రహదారుల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటును మరింత విస్తరించాలని ఎస్పీ గారు సూచించారు. ప్రజలు, వ్యాపార సంస్థలు, స్థానిక సంస్థల సహకారంతో మరిన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాలు నిరంతరం పనిచేసేలా వాటి పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని, సాంకేతిక లోపాలు ఉంటే వెంటనే సరిచేయించాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ గారు అధికారులను ఆదేశించారు. సైబర్ మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి, బాధితుల డబ్బు మరింతగా ఇతర ఖాతాలకు బదిలీ కాకుండా సత్వర చర్యలు చేపట్టి, వీలైనంత త్వరగా నష్టాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై నిరంతర నిఘా కొనసాగించాలని ఎస్పీ గారు సూచించారు. మాదకద్రవ్యాల సరఫరా గొలుసును గుర్తించి, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.జిల్లా సరిహద్దు ప్రాంతాల వద్ద అక్రమ రవాణా, ఇసుక అక్రమ మైనింగ్, పీడీఎస్ బియ్యం మరియు ఇతర నిత్యావసర వస్తువుల అక్రమ తరలింపులు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి. సరిహద్దు ప్రాంతాల మీదుగా రాకపోకలు సాగించే వాహనాలను నిరంతరం తనిఖీ చేస్తూ, అనుమానాస్పద వాహనాలు, వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి.ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారి సమస్యలను సానుకూలంగా విని, చట్టపరమైన పరిధిలో సత్వర పరిష్కారం చూపాలని ఎస్పీ గారు సూచించారు. బాధితుల ఫిర్యాదులపై నిర్లక్ష్యం లేకుండా స్పందించాలని, ప్రజలకు న్యాయం అందించే విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేర నియంత్రణ, నేరాల ఛేదన, కేసుల దర్యాప్తు, కోర్టు కేసుల్లో శిక్షల శాతం పెంపు వంటి అంశాలపై అధికారులు నిరంతరం దృష్టి సారించాలని ఆదేశించారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ, శాస్త్రీయ దర్యాప్తు విధానాలను అవలంబించి, ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించేలా ప్రతి అధికారి సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారు సూచించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రమేష్, డీఎస్పీలు, మల్లారెడ్డి,శ్రీనివాస్ రావు,రవి కుమార్, లక్ష్మి నారాయణ,సీఐలు, ఎస్ఐలు మరియు సంబంధిత పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల పనులను సత్వరమే పూర్తి చేసి ప్రజలకు నమ్మకం, భరోసా కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.

**నల్లగొండ ఆగస్టు 17 విజయ కెరటం ప్రతినిధి**

సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్డీవోలు, తహసీల్దార్లతో మండల ప్రజావాణి, భూభారతి, రీ-సర్వే తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రతి పనిని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.మండల ప్రజావాణికి ప్రజల నుండి మంచి స్పందన వస్తోందని, ప్రజలకు ప్రజావాణిపై నమ్మకం ఉందని , ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, ఈ విషయంలో అధికారులు బాధ్యతతో పనిచేసి ప్రజలకు నమ్మకం, భరోసా కల్పించాలని, అధికారులు సమర్థవంతంగా పనిచేస్తే ప్రజలు సంతోషంగా ఉంటారని అన్నారు.దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కారాన్ని కూడా ఆన్‌లైన్‌లో ఉంచాలని చెప్పారు.భూ భారతి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని,భూ భారతిలో జూలై 15 వరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే వేగవంతం చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. భూభారతి పనుల్లో తహసీల్దార్లు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రీ-సర్వేకు సంబంధించి గ్రౌండింగ్ దశలో పెండింగ్‌లో ఉన్న పనులను ఈ వారంలోనే పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. ఇరిగేషన్‌కు సంబంధించిన భూముల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట అధికారులు స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి సర్వే నిర్వహించాలని ఆదేశించారు.రీ-సర్వే సందర్భంగా ప్రభుత్వ భూములకు ఎలాంటి నష్టం జరగకుండా, పట్టా భూముల హక్కులకు కూడా భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సర్వే పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయడంతో పాటు, ప్రతి దశలో నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా రెవిన్యూ అధికారి దశరథ, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి దేవరాజ్, ఆర్డీవోలు, తహసిల్దారులు హాజరయ్యారు



Printed, Published Edited and Owned by MAKSOOD AHAMED MOHAMED,H.No. 5-8-222/1, Shams Nagar, BTS Nalgonda - 508 001 (Telangana State) Printed at Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA 508 001, (Telangana State), Published From: Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA - 508 001 (A.P.), Editor: MAKSOOD AHAMED MOHAMED Cell: 9908408528